## ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

### - వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య


పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య.

**బద్వేలు రూరల్, జనవరి 02 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రైతులందరూ రబీ సీజన్‌కు సంబంధించి పంట వేసుకున్న రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య పేర్కొన్నారు. పలు గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి ఒక్క రైతు రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం అమ్మాలన్నా, ఎరువులు, పురుగు మందులు పొందాలన్నా ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని పేర్కొన్నారు. బద్వేలు పరిధిలోని పంగావాండ్లపల్లెలో పంట నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతులకు ఎవరైనా రైతులు పంట నమోదు చేయించుకోనివారు ఉంటే వాలంటీరు సహాయంతో తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని లేదా రైతు భరోసా కేంద్రాల వద్ద అయినా చేయించుకోవాలని సూచించారు. ఎందుకంటే రైతులకు వచ్చే పథకాలు కొన్ని అమలయ్యేందుకు సహాయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు



**కాశినాయన, జనవరి 02 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంగనపల్లె సచివాలయం నందు ఫ్యామిలీ ఫిజిషియన్ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు, డా॥ సాయి తేజ ఆధ్వర్యంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం జరిగిందని, షుగర్, బీపి, ఆస్తమా, గ్యాస్ ట్రబుల్, జ్వరం, జలుబు పరీక్షలు నిర్వహించి, మందులు అందించినట్లు డా॥ సాయి తేజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగనపల్లె, ఆకుల నారాయణ పల్లె గ్రామ ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని 104 వాహనం ద్వారా 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులను సద్వినియోగం చేసుకోవాలని అంబులెన్స్ చంద్ర శేఖర్, సచివాలయ ఏఎన్ఎం స్రవంతి ప్రజలకు విన్నవించారు. సిహెచ్‌వో అంబులెన్స్ వారు సచివాలయం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఈ కాన్సెప్ట్ ద్వారా పలు రకాల మందులు అందజేయడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు ఆరోగ్యశ్రీ చికిత్స చేయించుకున్న వారికి రికార్డులో నమోదు చేసుకొని పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దనే పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడానికి సులభం అవుతుందని, నమోదు కార్యక్రమం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు రెడ్డి, చంద్ర శేఖర్, స్రవంతి, పద్మ, రవి, సునీత, ఆదిలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**బద్వేలు రూరల్, జనవరి 02 ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత పురాతనమైన లక్ష్మీపాలెంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అలాగే పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుండే దేవాదాయ శాఖ అధికారి శివయ్య మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్లు బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, మెంటా అశోక్‌ల ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా తెల్లవారుజామున 4 గంటలకే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు దర్శనం కల్పించారు. తెల్లవారుజాము నుండే భక్తాదులందరూ భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయానికి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తాదులందరికీ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్ అధినేత తులసి నాగరాజ ప్రత్యేక లడ్డూ ప్రసాదాలను అందజేశారు. డా॥ సత్య శ్రీనివాసులు ప్రత్యేక ప్రసాదాలను భక్తులకు అందజేశారు. అనంతరం నెల్లూరు రోడ్‌లోని శ్రీవారి ఆలయంలో పలు రకాల విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సాంబయ్య, రాజు, కొండయ్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు చిన్ని చెంచురత్నం, వర్ధిరెడ్డి శివారెడ్డి, జయరామిరెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తర ద్వార దర్శనంకు బారులు తీరిన భక్తులు

**చిట్వేలి, జనవరి 2 ప్రభాతవార్త**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిట్వేలి మండల పరిధిలోని ప్రజలు ఉత్తర ద్వారా దర్శనం కోసం పలు దేవాలయాల్లో సోమవారం ఉదయం నుంచే బారులు తీరారు. కాగా కెస్ అగ్రహారం గ్రామంలోని శ్రీభూనీల సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం ఋగ్వేద సంహిత పారాయణం, మధ్యాహ్నం అన్నదానం, భక్తులందరికి స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని ఆలయ కమిటీ సభ్యులు కల్పించారు.

## నెమళ్ల పునరుత్పత్తి కేంద్రంపై దృష్టి సారించండి

**వేంపల్లె, జనవరి 2, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయలో ఉన్న నెమళ్ల పునరుత్పత్తి, సంరక్షణ కేంద్రాలపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇడుపులపాయలో నెమళ్ల సంరక్షణ, పునరుత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. నిత్యం సందర్శకులతో పండుగ వాతావరణం ఉండేదన్నారు. తర్వాత వచ్చిన తెదేపా, వైకాపా ప్రభుత్వాలు ఈ కేంద్రానికి నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశాయని చెప్పారు. ప్రస్తుతం కొన్ని నెమళ్లు మాత్రమే ఉన్నాయని, వీటికి కూడా రక్షణ లేదన్నారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా మూసేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## పింఛన్ పెంపుదల వారోత్సవాలు

### - ఎంపిడివో రామకృష్ణయ్య

**బద్వేలు రూరల్, జనవరి 02 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో అందించేటటువంటి పింఛన్ 2500 రూపాయలు నుండి 2750 రూపాయలకు పెంచి ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజుల పాటు వైఎస్సార్ పింఛన్ కానుక, పింఛన్ పెంపుదల వారోత్సవాలు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు, పంచాయతీ పరిధిలోని పలువురు నూతనంగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు ఉత్తర్వులు, పింఛన్ పాసు బుక్కులను అందించాలని ఎంపీడీవో రామకృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ సహాయకులు, గ్రామ పంచాయతీ నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు పింఛన్ పంపిణీ నిమిత్తం అవసరమైన నగదును ముందుగానే బ్యాంకు నుండి డ్రా చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక, పింఛన్ పంపిణీ వారోత్సవాల కార్యక్రమాలకు పింఛన్ మంజూరైన లబ్ధిదారులు, సంబంధిత గ్రామ వాలంటీర్లు తప్పక హాజరుకావాలని సూచించారు. 4వ తేదీ ఉదయం 9 గంటలకు ఎన్జీవో కార్యాలయం నందు బద్వేలు మండల పరిధిలోని కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు తగు సూచనలు తప్పక పాటించా మండల పరిధిలో నిర్వహించే వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## కొంగలవీడులో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



**బద్వేలు రూరల్, జనవరి 02 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొంగలవీడు గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో గ్రామ ప్రజలు మరియు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని తెల్లవారుజామునే వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారామ లక్ష్మణులకు వివిధ రకాల ద్రవ్యాలతో పంచామృతాభిషేకంతో పాటు కుంకుమార్చన, పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సుగవాసి ప్రసాద్‌బాబు


రాయచోటి అర్బన్.జనవరి 02 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాయచోటి పట్టణం మాసాపేటలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి మాజీ టీటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు ఆలయ చైర్మన్ సుగవాసి జానకిరామ్ కమిటి సభ్యులు ఆహ్వానం మేరకు ప్రసాద్‌బాబు విచ్చేశారు. ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే శ్రీనివాసులు, కొట్టే శేఖర్, కెసి ప్రసాద్, కోలా నాగరాజ, నాని, గోపి, లాయర్ సతీస్‌రెడ్డి, మన్నేరు రామాంజులు, రాజశేఖర్, రవికుమార్, వాసు, సహదేవ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల తాత దేవాలయం నందు ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు


చిట్వేలి, జనవరి 2 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని కెకె వడ్డిపల్లె మూల రోడ్డు నందు జీవ సమాధి చెంది శివైక్యం పొందిన శ్రీ శ్రీరాముల తాత దేవస్థానం దగ్గర సోమవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు, భక్తిగీతాలు గానం చేశారు. మధ్యాహ్నం భారీఎత్తున అన్నదానం నిర్వహించారు. రాత్రికి చెక్కభజనలు, అగ్నిగుండం, శాంతి హోమం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిస్తామని కమిటీ సభ్యులు కోటకొండ మురళీకృష్ణ, నంద్యాల ధనంజయ, ఒర్సు శ్రీనివాసులు, రేవూరి నరసింహులు తదితరులు తెలిపారు.

## లక్ష్మీనరసింహాలయంలో కల్యాణోత్సవం


పెండ్లిమర్రి, జనవరి 2, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నదాసరిపల్లె సమీ పంలో వెలసిన శ్రీ వేయినూతుల కోన ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో, వేద మంత్రోచ్చారణల మధ్య కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త పిన్నిపాటి హరిప్రసాద్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 8న ఘనంగా గోదాదేవి, మహాలక్ష్మీదేవి సమేత రంగనాథస్వామి కళ్యాణం


నందలూరు, జనవరి 2 ప్రభాతవార్త

రాజంపేట శ్రీ తిరుప్పావై భక్తసేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని తోట కళ్యాణమండపంలో జనవరి 8వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీగోదాదేవి, శ్రీమహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. కళ్యాణోత్సవానికి ముందు షోడాషోవాచారా పూజలతో గోపూజ, విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై పారాయణం, కోలాటం, ఎదుర్కోలు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులందరికి సంకల్పంతో పాటు పసుపు, కుంకుమ, గాజులు, పసుపుదారం, రవికలు, శ్రీతిరుప్పావై భక్తసేవాసమితిచే అందించనున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు, తెలుగు గిన్నీస్ రికార్డు గ్రహీత హైదరాబాదుకు చెందిన గురుశ్రీ వెంకటేశ్వర్లు, కోటపాటి గోవిందా దాతచే అన్నమాచార్య కీర్తనార్చన ఉంటుందన్నారు. కళ్యాణోత్సవానికి అందరూ ఆహ్వానితులే. కళ్యాణం అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని గోదాదేవి, లక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథస్వామి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుకొంటున్నాము.

## సొరెడ్డిపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం


ప్రొద్దుటూరు జనవరి 2, ప్రభాతవార

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామపంచాయతీ పరిధి లోని సొరెడ్డి పల్లెలో సర్పంచ్ మార్చి రెడ్డి కొండారెడ్డి ఉప సర్పంచ్ మార్చి రెడ్డి శ్రీని వాసుల రెడ్డి సొ రెడ్డి పల్లె తుపాకుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ది తీరుపై ఆరా తీశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ఒకవేళ అందకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో గతంలో ఉన్న పంట కాలువను పునరుద్ధరించాలని రోడ్లు బాగు చేయాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు విద్యుత్ లైన్లు సరిగా లేవని తక్షణమే మార్పిడి చేసి విద్యుత్తు పునరుద్ధరించాలని కోరారు స్పందించిన ఎమ్మెల్యే రాచమల్లు అక్కడికక్కడే అధికారులతో చర్చించి త్వరితగతిన ప్రజలు అడిగిన సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రొద్దు టూరు మండలాధ్యక్షుడు యాదవ్ వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి ఎంపీటీసీ ప్రవీణ్ గ్రామ వైసిపి నాయకులు రామకృష్ణారెడ్డి శ్రీనివాసుల రెడ్డి చిన్న నారాయణరెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ కుమార్ రెడ్డి వీరారెడ్డి మల్లికార్జున రెడ్డి, గంజికుంట శివారెడ్డి,వైసీపీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్, న్యాయ విజ్ఞాన సదస్సులు

**కడప లీగల్, జనవరి 2, ప్రభాతవార్త:**



కడప పురుషుల కేంద్ర కారాగారం, మహిళల కారాగారంలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కం సీనియర్ సివిల్‌జడ్జీ ఎస్.కవిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వ్యాధి ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల డాక్టర్లు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటూ ఉండాలన్నారు. ఖైదీల కుటుంబ సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు న్యాయ సలహాలు సహాయం అందిం చడం లాంటి విషయాలను వివరించారు. జైలు పరిసరాలను పరిశీలించారు. కేంద్ర కారాగారంలో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. మహిళా కారాగారంలో విడుదలవుతున్న మహిళా ఖైదీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషులు మహిళల కేంద్ర కారాగార డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, డాక్టర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

## గోవింద నామ్మస్మరణలో మారుమ్రోగిన ఆలయాలు

### వైసిపి మండల నాయకులు భాస్కర్‌గౌడుచే అభిషేకాలు


రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త:

గోవిందా..గోవిందా..గోవిందా వెంకటరమణ గోవిందా అంటూ వైకుంఠ ఏకాదశి రోజున ప్రత్యేక నామస్మరణలతో భక్తాదులు పలు ఆలయాల్లో మారుమ్రోగించారు. మండలంలోని పలు ఆలయాల్లో చిన్న, పెద్ద ఆలయాలు అన్ని కిటకిటలాడాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వైసిపి మండల నాయకులు భాస్కర్‌గౌడుచే అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయం, చెంబకూరులోని గట్టు వెంకటేశ్వరస్వామి ఆలయం, మినికి కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, దిన్నెపల్లి వేణుగోపాల్‌స్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం అర్చకులు ఏర్పాటు చేశారు. స్వామిదర్శనం అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా అర్చకులు స్వామితిన్నిలి, శంకరస్వామిలు భక్తులకు స్వామిదర్శనం కల్పించారు. లక్ష్మీజనార్ధనస్వామి ఆలయంలో వైసిపి మండల నాయకులు భాస్కర్‌గౌడు, కిట్టేగౌడు ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీల్దార్, పోలీసులు, మండల నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, భక్తులు అధికసంఖ్యలో స్వామిని దర్శించుకొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గోపవరం,జనవరి 2 ప్రభాతవార్త;**



మండలంలోని గరుడయ్య సత్రం వద్ద సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన జాహిద్(24) అనే వ్యక్తి ప్రమాద స్తలంలోనే మృతి చెందాడు.రెండు ద్విచక్ర వాహణాలు ఎదురెదురుగా ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది.మృతుడు జాహిద్‌కు మర్రిపాడు వద్ద పంచర్ అంగడి ఉంది.ఈయన మర్రిపాడునుంచి దువ్వూరు దగ్గర ఉన్న మరో పంచర్ అంగడికి వెళూతూ ఉండగా జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సమస్యల పరిస్కారమే స్పందన లక్ష్యం

### ఎంఎస్ఓ నాగరాజు,ఎమ్మార్వో జీవన్ చంద్రశేఖర్

**గోపవరం, జనవరి 2 ప్రభాతవార్త;**



మండల ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటి కప్పుడు పరిస్కరంచడమే స్పందన ప్రధాన లక్ష్యం అని మండల ప్రత్యేకాదికారి ఎం,నాగరాజు తాహశీల్దారు జీవన్ చంద్రశేఖర్‌లు సంయుక్తంగా పేర్కొన్నారు. స్దానిక తాహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు స్పందన కార్యక్రమలో అందుబాటులో ఉంటారన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేద్రానికి వెళ్లినా వాటిని పరిస్కరించాల్సింది స్దానిక అధికారులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.ఈ మేరకు స్దానికంగా నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచు కోవాలన్నారు. ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.పరిశుబ్రత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి,పిఆర్ఏఈ చిట్టిబాబు,ఎపిఓ జయచంద్ర,ఆయా శాఖాదికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రధానం

**కడప, జనవరి 2 ప్రభాతవార్త :**



కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సంయుక్త ఆచార్యులుగా పనిచేస్తున్న మొహమ్మద్ మహబూబ్ పాషాకు కేఎల్ విశ్వ విద్యాలయం విజయవాడ (ఆంధ్ర ప్రదేశ్) పీహెచ్‌డీ డిగ్రీ పట్టాను ప్రధానం చేశా రని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కేఎల్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో కంప్రెస్డ్ థర్మల్ వేవ్ డిటెక్షన్ అండ్ రేంజింగ్ ఫర్ సబ్ సర్ఫేస్ అనాలసిస్ ఆఫ్ సాలిడ్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను పీ హెచ్ డీ డిగ్రీ పట్టాను ప్రధానం చేశారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ప్రధా న చార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమ లత అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి - వైష్ణవ ఆలయాలలో భక్తులు కిటకిట

**రాజుపాళెం, జనవరి02, ప్రభాతవవార్త .**



మండల పరిధిలోని గ్రామగ్రామాన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్బంగా సోమవారం వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి, తెలంవారు జామునుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వెల్లాల పుణ్యక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్బంగా ఆలయాలన్నీ శోభాయమానంగా ప్రత్యేక అలంకరణలో ఉత్తరద్వారం దర్శనం భక్తుల సౌకర్ధాం ప్రత్యేక ఎర్పాట్లను ఆలయ కమిటి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ ఆద్వర్యంలో చేశారు.హిందూ సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో పెద్ద సంఖ్యలోదంపతులు సతిసమేతంగా ఆలయాలకు వెళ్ళి స్వామివారిని దర్శించుకొని పూజలు నర్విహించారు.పుణ్యక్షేత్రంలోని మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి,ప్రసిద్ద శ్రీసంజసీవరాయస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి, శ్రీపార్వతీదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు దీంతో ఆలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి,భక్తితో ఉపవాసాలు, జాగరణలు చేస్తూ పలుఆలయాలలో భజనలు,విష్ణునామకీర్తనలు ఆలపించారు.మరుగౌతున్న మనభారతీయ సంస్కృతి సాంప్రదాయాలు,నియమాలు,ఆచార వ్యవహారాలు నేటి సమాజంలో ప్రసారమాధ్యమాలు దిన, వార, మాస పత్రికలు, టెలివిజన్‌లు, సోషల్‌మీడియా ప్రసారాలతో ప్రతిఒక్కరు తెలుసుకోవటం,ఆచరణలలో ముందడుగు సాధించటంతో భారతావనిలో భారతీయసంస్కృతి పూర్వవైభవం సంతరించు కోనున్నదని పలువురు అభిప్రాయంను వ్యక్తపరిచారు.

## పండుగలా పెన్షన్ల పంపిణీ

**పులివెందుల రూరల్, జనవరి 2, ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని 21, 22 వార్డులలో నూతన పెన్షన్లు సోమవారం మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాల్లో భాగంగా అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కమీషనరు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, శ్యామలాదేవి, కిషోర్, వైకాపా నాయకుడు నరసారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రివెన్‌సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఉచిత అన్నదానం

**రాయచోటి.జనవరి 02 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ , ఎస్పి కార్యాలయం వద్ద వచ్చే గ్రివెన్‌సెల్, జిల్లా నలుమూలల నుంచి సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమం అర్జీదారులకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమం నేటితో ఐదవ వారానికి చేరుకుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారినికై స్పందన కార్యక్రమం ద్వారా వారి సమస్యల పరిష్కారం అర్జీదారులు జిల్లా అధికారులకు సమర్పించేందుకు సూదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రజలు బోజనం కోసం ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలమేరకు అన్నదానం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, బేపారి మహమ్మద్‌ఖాన్, మాజీమార్కెట్ కమిటి చైర్మన్ చెన్నూరు అన వ్వర్‌బాష, వ్యవసాయ సలహాకమిటి సభ్యులు రవిరాజు, కౌన్సిలర్‌లు జయన్న నాయక్, భాస్కర్, మరికినాటి వెంకట్రామిరెడ్డి, వాల్మికీ సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, కొత్తపల్లి ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

పేరు : గొట్టం ఉమా శంకర్, తండ్రి : రామచంద్రయ్య, ఎగువ పల్లి (గ్రా), చిట్వేలి (మం), అన్నమయ్య జిల్లా నివాసైన నా యొక్క పాస్‌పోర్టు (నెంబర్ K2470829) పోయినది. దొరికిన వారు దయవుంచి పై అడ్రస్ నందు ఇవ్వగలరు.

**CHANGE OF NAME**

SHAIK KALLURI ARIF S/o SHAIK KALLURI MAHAMMAD GOUSE D.No. 6/26, Patha peta Street, Vempalli (V&P), Vempalli (M), YSR Kadapa (Dist), A.P., here by State that my Name in my Passport No. A488351 was recorded by SHAIK KALLURU MAHAMMAD ARIF my actual Name as for SSS certificate SHAIK KALLURU ARIF

